# సంఖ్యా కాండము 15వ అధ్యాయము

## అనుబంధార్పణలు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – నేను మీకిచ్చుచున్న దేశ
నివాసములలో మీరు ప్రవేశించిన తరువాత 3 యెహోవాకు ఇంపైన సువాసన కలుగునట్లుగా గోవులలోనిదానినేకాని, గొఱ్ఱె మేకలలోని
దానినేకాని, దహనబలిగానైనను, బలిగానైనను తెచ్చి, మ్రొక్కుబడి చెల్లించుటకనియో, స్వేచ్ఛార్పణగాననియో, నియామక కాలమందు
అర్పించునదియనియో, దేనినైనను మీరు అర్పింపగోరినయెడల 4 యెహోవాకు ఆ అర్పణము నర్పించువాడు ముప్పావు నూనెతో
కలుపబడిన రెండు పళ్లపిండిని నైవేద్యముగా తేవలెను. 5 ఒక్కొక్క గొఱ్ఱెపిల్లతోకూడ దహనబలిమీదనేమి బలిమీదనేమి పోయుటకై
ముప్పావు ద్రాక్షారసమును పానార్పణముగా సిద్ధపరచవలెను. 6 పొట్టేలుతో కూడ పడినూనెతో కలుపబడిన నాలుగుపళ్ల పిండిని
నైవేద్యముగా సిద్ధపరచవలెను. 7 పడి ద్రాక్షారసమును పానార్పణముగా తేవలెను; అది యెహోవాకు ఇంపైన సువాసన. 8 మ్రొక్కుబడిని
చెల్లించుటకైనను యెహోవాకు సమాధాన బలినర్పించుటకైనను నీవు దహనబలిగానైనను బలిగానైనను కోడెదూడను సిద్ధపరచినయెడల
9 ఆ కోడెతో కూడ పడిన్నరనూనె కలుపబడిన ఆరుపళ్ల గోధుమపిండిని నైవేద్యముగా అర్పింపవలెను. 10మరియు యెహోవాకు ఇంపైన
సువాసనగల హోమముగా 11 పడిన్నర ద్రాక్షారసమును పానీయార్పణముగా తేవలెను; ఒక్కొక్క కోడెతోకూడను ఒక్కొక్క పొట్టేలుతో
కూడను, గొఱ్ఱెలలోనిదైనను మేకలలోనిదైనను ఒక్కొక్క పిల్లతో కూడను, ఆలాగు చేయవలెను. 12 మీరు సిద్ధపరచువాటి లెక్కనుబట్టి
వాటి లెక్కలో ప్రతిదానికిని అట్లు చేయవలెను. 13 దేశములో పుట్టినవారందరు యెహోవాకు ఇంపైన సువాసనగల హోమార్పణమును
తెచ్చునప్పుడు ఆలాగుననే చేయవలెను. 14 మీయొద్ద నివసించు పరదేశిగాని మీ తరతరములలో మీ మధ్యనున్నవాడెవడుగాని
యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము అర్పింపగోరినప్పుడు మీరు చేయునట్లే అతడును చేయవలెను. 15 సంఘమునకు, అనగా
మీకును మీలో నివసించు పరదేశికిని ఒక్కటే కట్టడ; అది మీ తరతరములకుండు నిత్యమైన కట్టడ; యెహోవ సన్నిధిని మీరున్నట్లే
పరదేశియు ఉండును. 16 మీకును మీయొద్ద నివసించు పరదేశికిని ఒక్కటే యేర్పాటు, ఒక్కటే న్యాయవిధి యుండవలెను. 17 యెహోవా
మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము 18 – నేను మిమ్మును కొంచుపోవుచున్న దేశములో మీరు
ప్రవేశించిన తరువాత 19 మీరు ఆ దేశపు ఆహారమును తినునప్పుడు ప్రతిష్ఠార్పణమును యెహోవాకు అర్పింపవలెను. 20 మీరు మీ
మొదటి పిండిముద్ద రొట్టెను ప్రతిష్ఠార్పణముగా అర్పింపవలెను; కళ్లపు అర్పణమువలె దాని అర్పింపవలెను. 21 మీ తరతరములకు
మీ మొదటి పిండిముద్దలోనుండి ప్రతిష్ఠార్పణమును యెహోవాకు అర్పింపవలెను.

**Numbers 15 : *The law of the meat-offering and the drink-offering The stranger under the same law.*** 15:1 And the LORD spake unto Moses, saying, 15:2 Speak unto the children of Israel, and say unto them, When ye be come into the land of your habitations, which I give unto you, 15:3 And will make an offering by fire unto the LORD, a burnt offering, or a sacrifice in performing a vow, or in a freewill offering, or in your solemn feasts, to make a sweet savour unto the LORD, of the herd, or of the flock: 15:4 Then shall he that offereth his offering unto the LORD bring a meat offering of a tenth deal of flour mingled with the fourth *part* of an hin of oil. 15:5 And the fourth *part* of an hin of wine for a drink offering shalt thou prepare with the burnt offering or sacrifice, for one lamb. 15:6 Or for a ram, thou shalt prepare *for* a meat offering two tenth deals of flour mingled with the third *part* of an hin of oil. 15:7 And for a drink offering thou shalt offer the third *part* of an hin of wine, *for* a sweet savour unto the LORD. 15:8 And when thou preparest a bullock *for* a burnt offering, or *for* a sacrifice in performing a vow, or peace offerings unto the LORD: 15:9 Then shall he bring with a bullock a meat offering of three tenth deals of flour mingled with half an hin of oil. 15:10 And thou shalt bring for a drink offering half an hin of wine, for an offering made by fire, of a sweet savour unto the LORD. 15:11 Thus shall it be done for one bullock, or for one ram, or for a lamb, or a kid. 15:12 According to the number that ye shall prepare, so shall ye do to every one according to their number. 15:13 All that are born of the country shall do these things after this manner, in offering an offering made by fire, of a sweet savour unto the LORD. 15:14 And if a stranger sojourn with you, or whosoever *be* among you in your generations, and will offer an offering made by fire, of a sweet savour unto the LORD; as ye do, so he shall do. 15:15 One ordinance *shall be both* for you of the congregation, and also for the stranger that sojourneth *with you,* an ordinance for ever in your generations: as ye *are,* so shall the stranger be before the LORD. 15:16 One law and one manner shall be for you, and for the stranger that sojourneth with you. 15:17 And the LORD spake unto Moses, saying, 15:18 Speak unto the children of Israel, and say unto them, When ye come into the land whither I bring you, 15:19 Then it shall be, that, when ye eat of the bread of the land, ye shall offer up an heave offering unto the LORD. 15:20 Ye shall offer up a cake of the first of your dough *for* an heave offering: as *ye do* the heave offering of the threshingfloor, so shall ye heave it. 15:21 Of the first of your dough ye shall give unto the LORD an heave offering in your generations.

## పొరబాటున చేసిన ఆజ్ఞాతిక్రమమునకు అర్పణ

22 యెహోవా మోషేతో చెప్పిన ఆజ్ఞలన్నిటిలో, అనగా యెహోవా ఆజ్ఞాపించిన దినము మొదలుకొని అటుపైని మీ తరతరములకు 23 యెహోవా మోషే ద్వారా మీకు ఆజ్ఞాపించినవాటిలో పొరబాటున దేనినైనను మీరు చేయకపోయినప్పుడు, అది సమాజమునకు తెలియబడనియెడల 24 సర్వసమాజము యెహోవాకు ఇంపైన సువాసనగా నుండుటకై దహనబలిగా ఒక కోడెదూడను, విధిచొప్పున దాని నైవేద్యమును దాని పానీయార్పణమును పాపపరిహారార్థబలిగా ఒక మేకపిల్లను సిద్ధపరచవలెను. 25 యాజకుడు ఇశ్రాయేలీయుల సర్వసమాజము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను; తెలియకయే దాని చేసెను గనుక క్షమింపబడును. వారు పొరబాటున చేసిన పాపములనుబట్టి తమ అర్పణమును, అనగా యెహోవాకు చెందవలసిన హోమమును పాపపరిహారార్థబలిని యెహోవా సన్నిధికి తీసికొని రావలెను. 26 అప్పుడు ఇశ్రాయేలీయుల సర్వసమాజమేమి, వారి మధ్యను నివసించు పరదేశియేమి క్షమాపణ నొందును; ఏలయనగా ప్రజలందరు తెలియకయే దానిచేయుట తటస్థించెను. 27 ఒకడు పొరబాటున పాపము చేసిన యెడల వాడు పాపపరిహారార్థబలిగా ఏడాది ఆడుమేకపిల్లను తీసికొని రావలెను. 28 పొరబాటున యెహోవా సన్నిధిని దాని చేసెను గనుక తెలియకయే పాపముచేసిన వాని నిమిత్తము యాజకుడు ప్రాయశ్చిత్తము చేయును; వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటవలన వాడు క్షమాపణ నొందును. 29 ఇశ్రాయేలీయులలో పుట్టినవాడేగాని పరదేశియేగాని యెవడైనను సాహసించి పాపముచేసిన యెడల వానికిని మీకును విధి ఒక్కటే యుండవలెను. 30 అయితే దేశమందు పుట్టిన వాడేకాని పరదేశియే గాని యెవడైనను సాహసించి పాపము చేసినయెడల31 వాడు యెహోవాను తృణీకరించినవాడగును గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండ కొట్టివేయబడును; వాడు యెహోవా మాటను అలక్ష్యము చేసి ఆయన ఆజ్ఞను మీరినందున నిశ్చయముగా కొట్టివేయబడును; వాని దోషశిక్షకు వాడే కారకుడు.

***The sacrifice for the sin of ignorance.*** 15:22 And if ye have erred, and not observed all these commandments, which the LORD hath spoken unto Moses, 15:23 *Even all* that the LORD hath commanded you by the hand of Moses, from the day that the LORD commanded *Moses,* and henceforward among your generations; 15:24 Then it shall be, if *ought* be committed by ignorance without the knowledge of the congregation, that all the congregation shall offer one young bullock for a burnt offering, for a sweet savour unto the LORD, with his meat offering, and his drink offering, according to the manner, and one kid of the goats for a sin offering. 15:25 And the priest shall make an atonement for all the congregation of the children of Israel, and it shall be forgiven them; for it is ignorance: and they shall bring their offering, a sacrifice made by fire unto the LORD, and their sin offering before the LORD, for their ignorance: 15:26 And it shall be forgiven all the congregation of the children of Israel, and the stranger that sojourneth among them; seeing all the people *were* in ignorance. 15:27 And if any soul sin through ignorance, then he shall bring a she goat of the first year for a sin offering. 15:28 And the priest shall make an atonement for the soul that sinneth ignorantly, when he sinneth by ignorance before the LORD, to make an atonement for him; and it shall be forgiven him. 15:29 Ye shall have one law for him that sinneth through ignorance, *both for* him that is born among the children of Israel, and for the stranger that sojourneth among them. 15:30 But the soul that doeth *ought* presumptuously, *whether he be* born in the land, or a stranger, the same reproacheth the LORD; and that soul shall be cut off from among his people. 15:31 Because he hath despised the word of the LORD, and hath broken his commandment, that soul shall utterly be cut off; his iniquity *shall be* upon him.

## విశ్రాంతి దినాచరణాతిక్రమమునకు మరణశిక్ష

32 ఇశ్రాయేలీయులు అరణ్యములో ఉన్నప్పుడు ఒకడు విశ్రాంతి దినమున కట్టెలు ఏరుట చూచిరి. 33 వాడు కట్టెలు ఏరుట చూచినవారు మోషేయొద్దకును అహరోనునొద్దకును సర్వసమాజము నొద్దకును వానిని తీసికొనివచ్చిరి. 34 వానికి ఏమి చేయవలెనో అది విశదపరచబడలేదు గనుక వానిని కావలిలో ఉంచిరి. 35 తరువాత యెహోవా ఆ మనుష్యుడు మరణశిక్ష నొందవలెను. 36 సర్వ సమాజము పాళెము వెలుపల రాళ్లతో వాని కొట్టి చంపవలెనని మోషేతో చెప్పెను. కాబట్టి యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు సర్వ సమాజము పాళెము వెలుపలికి వాని తీసికొనిపోయి రాళ్లతో వాని చావగొట్టెను.

***The punishment of presumption The sabbath-breaker stoned.*** 15:32 And while the children of Israel were in the wilderness, they found a man that gathered sticks upon the sabbath day. 15:33 And they that found him gathering sticks brought him unto Moses and Aaron, and unto all the congregation. 15:34 And they put him in ward, because it was not declared what should be done to him. 15:35 And the LORD said unto Moses, The man shall be surely put to death: all the congregation shall stone him with stones without the camp. 15:36 And all the congregation brought him without the camp, and stoned him with stones, and he died; as the LORD commanded Moses.

## బట్టల అంచులకు కుచ్చులు

37 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 38 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము. వారు తమ తరతరములకు

తమ బట్టల అంచులకు కుచ్చులు చేసికొని అంచుల కుచ్చులమీద నీలిసూత్రము తగిలింపవలెను. 39 మీరు నా ఆజ్ఞలన్నిటిని జ్ఞాపకము
చేసికొని మీ దేవునికి ప్రతిష్ఠితులై యుండునట్లు మునుపటివలె కోరినవాటిని బట్టియు చూచినవాటినిబట్టియు వ్యభిచరింపక, 40 దాని
చూచి యెహోవా ఆజ్ఞలన్నిటిని జ్ఞాపకముచేసికొని వాటి ననుసరించుటకే అది మీకు కుచ్చుగానుండును. 41 నేను మీకు దేవుడనై
యుండునట్లుగా ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన మీ దేవుడనైన యెహోవాను; మీ దేవుడనైన యెహోవాను నేనే.

***The law for fringes on garment.*** 15:37 And the LORD spake unto Moses, saying, 15:38 Speak unto the children of Israel, and bid them that they make them fringes in the borders of their garments throughout their generations, and that they put upon the fringe of the borders a ribband of blue: 15:39 And it shall be unto you for a fringe, that ye may look upon it, and remember all the commandments of the LORD, and do them; and that ye seek not after your own heart and your own eyes, after which ye use to go a whoring: 15:40 That ye may remember, and do all my commandments, and be holy unto your God. 15:41 I *am* the LORD your God, which brought you out of the land of Egypt, to be your God: I *am* the LORD your God